గోలకొండ పత్రిక

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపబడును.

REGISTERED No. N. 45 | హైద్రాబాదు—దక్కన్. | REGISTERED No. M. 218

సంపుటము ౨ | ప్రభవ సంవత్సర మార్గశిర బ॥ ౯ శనివారము (౧౭ డిసెంబరు ౧౯౨౭) | సంచిక ౭౧

పత్రికాభిప్రాయము

కొందరు భాషాభిమానులు భాషాభిమానము అనగాని శాస్త్రాంగకమున సేవజేయుట స్వభాషా పత్రికలకు వ్యాసములను వ్రాయుచుండుట కాదనియని యొల్లరను విదితమే. పత్రికాధిపతులకు పంపిన మెయిరు వివిధ విశేషముల వ్యాసములను ప్రచురించుమనేయుదురు. మన యాంధ్రదేశమునందలి పత్రికా విలేఖరులకుగల భాషాభిమానము వారు వ్రాయుచుండు వ్యాసములనుబట్టి వ్యక్తమగుచుండును. కాని యనేకులు పాఠకసమాజము, కొందరు పత్రికాధిపతులు విధమైన విచిత్రమార్గము నవలంబించియున్నారు. తమ పత్రికలకు చిరకాలము సేవజేయుచు ప్రత్యేకాభిమానమును మాచించుచు వ్రాసెడి వ్యాసములను ప్రకటింప నొల్లకున్నారు. పంపబడిన వ్యాసమును కొంతవరకు ప్రకటించి, మరి యొక పదేశమునుండియైనను, గ్రంథ వ్యాసము లభింప వయ్యావకాశము పెదు నే మో యని తలంపుచే మొదటిదాని ప్రకటించుట మానివేయుచున్నారు. చూచితిరా! యెంతటి నిరుత్సాహమో పత్రికాధిపతులు తమకు చాదుకగా వ్రాయుచుండు విలేఖరులను వ్యాసకర్తలను ప్రోత్సహించుట నైతికముగ వారివిధిగా కాలేదా? లేఖకులు, వ్యాసకర్తలు మున్నగువారు ప్రతిఫలాపేక్షారహితులై భాషాసేవయొనర్చుచున్నారు. పాశ్చాత్య ఖండములయందు ప్రచుర పాశ్చాత్యదేశములయందు [illegible] విజ్ఞానమును సర్వతోముఖముగ [illegible] వారి విలేఖరులు, వ్యాసకర్తలు బహుళమైన పారితోషికముల నందుచున్నారు. ఇట్టి రీతిగా కొందరిచ్చుచున్న [illegible] జీవించుచున్నారు. కాని మనదేశమున కింతటి భాగ్యము లభింపకపోవునని నాకు తెలియును. కాని పత్రికలు మా వ్యాసములను బహుళముగ బంపినవో నిర్లక్ష్యము చేయక మాకుగా ప్రకటింపవలెను. లేదా తమ పత్రికలు తమని తోచిన యెడల విలేఖరులకు తిరిగి పంపివేయవలెను. వ్యాసమును కొంతవరకు సంచికలలో ప్రకటించుట ప్రారంభించి మధ్యను మానివేయుట నిజముగా శోచనీయము. ఇట్టి వ్యాసకర్తల యభిమానమునకు మానసమునకు విఘాతము కలుగును. దీనిని పత్రికాధిపతులు కావలెనని పత్రికా ప్రాశస్త్యమునకు భంగకరము కాదా? ఇటీవల నేనొక పత్రికకు పంపిన యత్యుత్తమమైన వ్యాసమును పత్రికాధిపతి శ్రమలకోర్చి సిద్ధపరచి ప్రకటనార్థము పంపియుంటిని. దాని పత్రికా సర్గము వారొకటి రెండు సంచికలలో మాత్రము ప్రకటించి మానివేసిరి. వారికెన్ని పర్యాయములు ఉత్తరములను వ్రాసినను తిరస్కరించి ప్రత్యుత్తరంబైన నొసంగరు. ఉత్తమ భావములు గలిగి మానవుని జ్ఞాననేత్రమును తెరిపించు వ్యాసములని వీరు నిరాకరించుటకు బలిడి వస్తువను ఇకపైరెట్టి వ్యాసముల ప్రకటింప నుద్యుక్తులో నూహింప వలదికాదు. కాబట్టి గోలకొండ, ఆంధ్ర, కృష్ణాది పత్రికాధిపతులవలె తదితర పత్రికాధిపతులును తమకు వ్యాసకర్తగా వ్రాయు విలేఖరులను వ్యాసకర్తలను దయచూపి ప్రోత్సాహము నిచ్చుటయందు ప్రోత్సాహ మొందుదురని విశ్వసించుచున్నాను.

ఇట్లు

పండిత హరి[illegible]శర్మ

వితంతువుల క్లబ్బులు

ఆస్ట్రియా ఖండపులోని వియన్నా నగరమున వితంతువుల క్లబ్బులని యెన్నియో క్లబ్బులనియు బహుళ దేరియున్నవి. ఆనగరమందు "హమాంత్రీవడోస్" క్లబ్బు అను పేర నొక ప్రత్యేక సమావేశ మందిరమున్నది.

వితంతువుల క్లబ్బులయందు వితంతువులకు పెరవ్వరును ప్రవేశించరాదు. ఈ క్లబ్బులయందు స్వేచ్ఛా విహారిణులగు పాశ్చాత్య వితంతువులు నిరంతరమును పేకయాడుటతోనో లేక పాటల పాడుటతోనో, లేక మధుర సంభాషణలతోనో కాలము గడిపెదరు. ఈ క్లబ్బులనుండి బడబనమువలె వారుడి యెప్పుడును వెలువడుచునే యుండును. ఈ క్లబ్బులను కొందరు చూడవచ్చు సాగించుచున్నారు. ప్రవేశ రుసుముగనే వేలకువేల రూపాయలు వసూలు చేయబడుచున్నది.

కొన్ని ప్రాతిపదిక సూత్రములు

లజపతిరాయిగారు "పీపుల్" పత్రికలో నిట్లు వ్రాయుచున్నారు:—

హిందూదేశములో నెవరైనను రాజకీయ స్వాతంత్ర్య నిర్మాణము చేయదలచిన యెడల యీ ప్రాతిపదిక సూత్రములను గ్రహించి పని ప్రారంభింపవలెను:—

1 భారత దేశమునకు న్యాయము కలుగజేయవలసినదని ఇంగ్లాండులో గాని, హిందూ దేశములో గాని విజ్ఞాపనలెన్ని చేయబడినను ఇంగ్లీషు వారందులకు మెత్తబడరు.

2 శాసన సభలోగాని శాసన సభలకు వెలుపల గాని మనము నారదమునీంద్రులవలె యుపాయముల నూహించిన, కౌటిల్యునివలె రాజ్యాంగ తంత్రముల బన్నినను, రాచకార్యముల మర్మములలో ఇంగ్లీషు వారి నతిక్రమింపజాలము. రాజ్యాంగ తంత్రములో వారిని మించిన నిపుణులులేరు.

3 మన మెడకు పొడుగైన పలుపు త్రాడునే కట్టెదరు. మన దేశములో మనము కొంచెము విశాలావకాశముతో సంచరింపవచ్చును. లేదా యీ పొడుగైన త్రాడుతో మనము యురితీసి కొనవచ్చును. మన ఐశ్వర్యమును వారు పీల్చి పిప్పిచేసి కొనుటకు వారికిగల యవకాశముల కెట్టి భంగము కలుగనంత వరకును మన మెడకు పొడుగైన పలుపుత్రాడును కట్టుట కంగీకరించెదరు.

4 స్వరాజ్య మార్గ మెక్కుడిదైన కష్టప్రయాసములతో కూడియున్నది. త్రోవలో ముండ్లు కలవు. పాము లనేకములున్నవి. విషకీటకము లడుగడుగునకును అడ్డపడుచుండును. నిజము ఇది బాటకాదు. అరణ్యముగుండా పోవలెను. అనేక విధములైన శత్రువులు అనేక రూపములుగా మనల నెదుర్కొనును. మనుష్య రూపమున కొందరు శత్రువులును, మృగముల రూపమున కొన్ని శత్రువులును రాక్షసుల రూపమున కొన్ని శత్రువులును మనల నెదుర్కొనును. పడరాని కష్టముల పడవలెను. తినరానితిండి తినవలెను. చేరరాని మనుష్యుల చేజిక్కవలయును. ఇటువంటి యసౌకర్యముల కలవాటు పడనివారు యీ త్రోవలో మీకు మార్గదర్శులై నడపించ జాలరు. అడుగడుగునకును వెనుదిరిగి మార్గములోని ప్రతి బంధకములను తొలగించి మీ గమనవైఖరి మార్చుకొనుచుండవలెను. ఈ త్రోవను నెతికి కొనుటకు బోవుటకు నిర్ణీతమైన పద్ధతి ఏదియును లేదు. ఎవరో యొక్క పద్ధతినే నమ్మిన లాభము లేదు.

5 శాసన సభలలోని ఆందోళనవల్ల లాభములే పోలేదు. కాని సోఫాలలో కూర్చుండి కదలలేనివారును, గద్దెమందిరములలో సుఖాసీనులై యైశ్వర్య సౌఖ్యములను విడనాడజాలని వారును మాత్రమే యీపని చేయదగినవారు.

నిజమైన యుద్ధమేది?

6 నిజమైన యుద్ధము శాసనసభల వెలుపలజరుగవలసి యున్నది. శాసన సభలలో నెట్టి ప్రసక్తియును లేనివారే యీ యుద్ధమునకు తగిన యోధులు. శాసన సభలలోని ఆందోళనము నామము. శాసన సభల వెలుపల చేయవలసిన ప్రచారము నందును ఒక్కడే నాయకుడుగా నుండజాలడు. ఒకే సౌధమునకు పోరాడ జాలరు. ఈ శాసనసభా మందిర వివాదములలో గౌరవ గర్వాతిశయముల గడించవలెనను వారును, ఇండియా దేశము ఇంగ్లాండు దేశములలోని ఉన్నతాధికారులయొక్క ప్రాపకమును సాంగత్యమును సంపాదించవలెనని కోరువారును, ప్రజామధ్యమందు శాసన సభలకు వెలుపల జేయవలసియున్న ప్రచారమందు నాయకత్వము వహించి నడిపింపజాలరు. వారి ప్రకృతి వేరు. వారి ప్రయోజనావసరములు వేరు. వారి చిత్తప్రవృత్తి వారి పర్యాలోకనము వేరు. కష్టముల నోర్చగల్గి స్వత్వమును త్యజించి ప్రజాసేవ చేయవలెనను వారికిని వీరికిని సామ్యములేదు. కొన్ని యుపపక్షముల వారికిని సంఘర్షణ మక్కరలేదు,

మహమ్మదీయులు — రాజకీయ స్వాతంత్ర్యము

రెండు పక్షములకును తేడ్పోరు కద్దకులు గలవు. పరస్పర సంఘర్షణముల కవసరములేదు. ఒకరి నొకరు నిందింపుకొనవలసిన యక్కఱలేదు. ఒకరి నొకరు దూషింపు కొనరాదు. ఏపక్షము వారికి తగిన కార్యరంగము ఆపక్షమునకు కలదు. పరస్పర భేదము లున్నను అన్యోన్యముగా నొక యంగీకార విధానము నేర్పర చుకొని కలిసి రాజకీయాందోళనము చేయవచ్చునని మహమ్మదీయ లీపద్ధతి నవలంబించు చున్నారు. హిందువుల యందున్నట్లు మహమ్మదీయులలో రాజకీయ వ్యవహారములయందు సమాధాన భావము కలదు.

నిజమైన దేశసేవకులకు సామ్రాజ్యసభ కార్యరంగముకాదు

వారికి అసెంబ్లీసభ తగిన రంగము కాదు. వారీ సభలను త్రొక్కి చూడ కూడదు. ఈ సభలలో ఏమి జరుగుచున్నదో యని తలపెట్టనైన కూడదు. వారే నిశ్చయులై జాతీయ పునర్నిర్మాణ కార్యమునకు పూనుకొనవలెను. ఓర్పుతో, దృఢనిశ్చయముతో తమ సమరము దీర్ఘమైనదని గుర్తెరింగి కృషిచేయ వలయును. ఇంతలో ఫలప్రాప్తి లేదని తెలిసికొని కృషిచేయ వలయును. వారు తమ కృషిని ప్రారంభించుటకు మహాత్మా గాంధిగారి ఖద్దరు కార్యక్రమముతో పని మొదలు పెట్టవచ్చును.

కావలెను

ఇద్దరు కన్యకలు, ఈ కన్యకలు విద్యావతులై రజస్వలలై యుండవలెను, వీరి తల్లిదండ్రాదులు ఆర్య సమాజములో గాని బ్రహ్మ సమాజములో గాని చేరిన బ్రాహ్మణులైనను వైశ్యులైనను బాధకము లేదు.

రెండవయు వార్య బ్రహ్మ సమాజములో చేరని తదితర స్థలములలో నున్న బాల్య వితంతువులైనను కావలెను. అయితే ఈ కన్యకలందఱును రజస్వలలై విద్యావతులై యుండవలయును.

వరులు వైశ్యులు, ఇంగ్లాండులో నొకరు బి. ఏ. చదువుకొని బ్రిటిషు యిలాకాలో పోలీసు యినస్పెక్టరుగా నున్నారు. వీరి జీతము ప్రస్తుతము 125 రూప్యములు. వీరి వయస్సు ప్రస్తుతము 30 వ సంవత్సరము. మరియొకరు, మద్రాసులో, బి. ఏ. క్లాసునందు చదువుచున్నారు. వీరి బంధువులలో చాలామంది పెద్దలును, మద్యోగస్థులును నున్నారు.

ఇందు విషయమై యుత్తర ప్రత్యుత్తరములు జరుప గోరువారు ఈ క్రింది చిరునామాను జరుప గోరుచున్నాడను.

అడ్రెసు

జి. యం. మనోహరరావుగారు

C/o. గోలకొండ పత్రికాధిపతి

త్రూపుబజారు

హైదరాబాదు (దక్కన్)

కేంద్రసంఘ వార్తలు

(కార్యదర్శి)

ప్రచారము

మా గౌరవ ప్రచారకుడగు శ్రీ లక్ష్మణశర్మగారు ఇటీవల మెదకు తరువాత మక్తారాజపేట, చేగుంట, కామారము, చందపేట, చంద్రాయిపేట, కామారెడ్డి, రాజంపేట, చిన మల్లారెడ్డి మున్నగు గ్రామములను దర్శించి, గ్రంథాలయోద్యమము, మున్నగు ప్రజాహిత విషయములను బోధించుచున్నారు. పలువురు, గోలకొండ, సుజాత, తెనుగు పత్రిక, వైశ్య మున్నగు పత్రికలకు చందాదారులగుటకు ప్రోత్సహించుచున్నారు.

కృతజ్ఞత

ఈ ప్రయాణములందు వారికి దేశ సోదరులు ఆతిథ్య మొసగియు, వేఱు విధముల సహాయము చేసియు మా కృతజ్ఞతకు పాత్రులగుచున్నారు. శ్రీయుతులు శివునూరి భిక్షలయ్య, రామకృష్ణయ్యగార్లు (చాకుంట), చందా వెంకట కృష్ణయ్యగారు వర్తకులు (మక్తారాజపేట), బ్ర. శ్రీ. బలరామయ్యగారు గ్రంథాలయ కార్యదర్శి (రాజంపేట) మున్నగు మహాశయులందరకును సంఘము పక్షమున వందనములు.

పాలవంచ సంస్థానము

ఈ సంస్థానములోని కుక్కునూరు గ్రంథాలయ కార్యదర్శులును, ఉత్సాహపూరిత దేశకార్య ధురీణులునగు శ్రీయుత కో. వెం. ల. నా. శర్మగారు మిగుల శ్రద్ధయుగ భాషా ప్రచార కార్యమును నెరవేర్చుచున్నారు. వీరు చేయుచున్న యత్నములు ఆంధ్ర పత్రికలందు వివరముగ వచ్చుచున్నవి. వీరు కేంద్ర సంఘమునుండి లఘు పుస్తకముల తెప్పించి తమ ప్రాంతపు జనులందు వ్యాపింప జేయుచున్నారు. ఇట్టి యుత్సాహవంతులెందరేని యిప్పుడు మన దేశమునకు గావలసి యున్నారు. వీరి కార్యదీక్షను అభినందించు చున్నాము.

సూర్యాపేట

ఇచ్చటి గ్రంథాలయమువారు ఆగిపోయిన సభలను మరల సమావేశ పరుప నాలోచించు చున్నట్లు తెలియుచున్నది. ఇదిచాల యుత్తమ కార్యము. వివరములు మునుదు వెలువడ గలవు. శ్రీయుతు యామారామ నరసయ్యగారును, లాభిసెట్టి లింగన్నగారును ఇతర వైశ్య ముఖ్యులును తలచినచో ఇదిగొప్ప కార్యము కాదు.

వరంగల్లు

ఇచ్చటి గ్రంథాలయ మహాసభ జరుపు విషయమున కొందరు ఆలోచన జరుపుచున్నట్లు వినుచున్నాము. ఈ యాలోచనలు ఫలోన్ముఖము లగుగాక, శ్రీయుతులు మాదిరాజ రామకోటీశ్వర రావు, టి. వరదరాజులు (హైకోర్టు వకీల్లు) సంకల్పించినచో ఇదియొక గొప్ప విషయము కాదు.

ఎల్లారెడ్డి పాలెము

వారికోలము గాఢస్ఫూర్తి దా నుదయించుచుండిన ఈ గ్రంథాలయము వారిప్పుడిప్పుడు మేల్కొను చుండుట ఉత్సాహకరము. ఇటీవల నిచట నొక పండిత సన్మాన సభ జరిపిరి. విఖ్యాతులగు శ్రీ శతావధానులు శేషాద్రి రమణకవులు ,, కాకతీయ సామ్రాజ్య చరిత్రము ను ౨౦౦ పుటల గ్రంథముగా ప్రకటింప నుద్దేశించి యున్నారనియు ఆ గ్రంథమునకు వలయు ముద్రణా వ్యయములకు గాను, ఎల్లారెడ్డి పాలెమునందును రేమిడి చర్ల యందును మధిర యందును నున్న కొందరు భాషాభిమానులు చందాచేసి మొత్తము ౧౫౦ రూపాయలు నుండిని ప్రంగవుల కర్పించిరి. ఇదిచాల మెచ్చదగు విషయము. ఈ కవివర్యులు నిజాం రాష్ట్రములోని ఆంధ్రుల యభ్యుదయమునకై ప్రయత్నించుచున్న మహాశయులలో ముఖ్యులని చెప్పవచ్చును. కనుక ఈ సహాయము సముచితమును, సత్పాత్రమును నని నమ్ముచున్నాము.

చారిత్రిక పరిశోధనము

మన రాష్ట్రములో పరిశోధనము చేయుటకై ఆంధ్రవిశ్వ విద్యాలయము వైసు చాన్సెలరుగారు శ్రీ శేషాద్రి రమణకవులను నియోగించు విషయమున ఏర్పాటులు జరుపుచున్నట్లు ఈకవి పరేణ్యులు ఎల్లారెడ్డి పాలెము సభలో సెలవిచ్చినట్లు తెలిసినది. ఇది నిజమైనచో చాల ప్రోత్సాహకరము. హైదరాబాదు నందిప్పుడు ఈ కార్యమును నెరవేర్చు చున్న సంఘ మొకటి కలదు. ఈ సంఘము పక్షమున నీకవి శ్రేష్ఠులు ప్రతి వత్సరము పనిచేసి కొంతసామగ్రి సిద్ధపరచి యున్నారు. ఆంధ్రవిశ్వ విద్యాలయమువారి తోడ్పాటు సంఘమువారికి లభించినచో కార్యము మరింత బాహుళ్యముగా జరుగ వచ్చును.

మధిర

ఇచ్చటి ఉస్మానియా గ్రంథాలయమువారు దీనితో నొక క్లబ్బును స్థాపించి యొక మందిరమును కొనినట్లును, దానియందే రెండు సంస్థలకుండ సంకల్పించినట్లును వినుచున్నాము. స్థానిక మున్సిపు సాహెబుగారు క్లబ్బు విషయమున చాల ఉత్సాహము కలిగియున్నట్లు తెలియుచున్నది. వీరు చాల విద్యా ప్రియులనియు, న్యాయబుద్ధిగల వారనియు, ప్రజాహిత తత్పరులనియు తెలిసినది. స్థానిక తహస్సీలు దారుగారు కూడ క్లబ్బు విషయమున ఉత్సాహవంతులై యున్నారు. స్థానిక న్యాయవాదులలో పలువురు దేశాభిమానులు కలరు. వీరి కృషివలన నొక యుత్తమ సంస్థ ఏర్పడు సూచనలు కన్పట్టుచున్నవి.

వివిధ విషయములు

బొంబాయి జాంబోరి

అఖిల భారత స్కౌటు జాంబోరీ రాజప్రతినిధి ఇర్విన్ ప్రభువుగారి సమక్షము గత ఆదివారము నాడు జయప్రదముగ జరిగెను. ౧౧ వేల స్కౌటు బాలురు ఇందు పాల్గొనియుండిరి. వైస్రాయి నుండి ౨౦ గురు ప్రత్యేకముగా జాంబోరీని దర్శించుటకు వచ్చిరి.

స్టాట్యుటరి కమీషన్

ఈ కమీషన్ సభ్యులు ఇంగ్లాండునుండి జనవరి ౧౯వ తేదివారు హిందూస్థానమునకై బయలు దేర నున్నారని ర్యూటరు వార్తలు తెలుపు చున్నవి.

లాల లజపతి రాయిగారు

లాలా లజపతి రాయిగారు మద్రాసు నందు జరుగనున్న అఖిల భారతదేశీయ మహాసభకు వెడలినని వారి అఖిలభారత వైశ్య సభాధ్యక్షత పదవి నిరాకరించుట వలన వెలియుచున్నది.

సక్లత్వాలా గారు

సక్లత్వాలా భారత దేశమునకు వచ్చుటకు పాసుపోర్టు అభ్యంతరమును తొలగించ వలెనని తీర్మానముగూర్చి మాటాడుచు వింటర్టన్ ఇంక తొలగింప బడదని ఖండితముగా చెప్పెను.

"హిందూ" పత్రికా సంపాదకత్వము

కాంగ్రెసు కమిటీ జనరల్ కార్యదర్శియు, "స్వదేశ మిత్రన్" అను అరవ దినపత్రికా సంపాదకులునగు ఎ. రంగస్వామి అయ్యంగారు జనవరి మొదటి తేదినుండి "హిందూ" పత్రికా సంపాదకులుగా నుందురు

భారత యువజన మహాసభ

మద్రాసునందు సమావేశము కానున్న భారత యువజన మహాసభకు ఢిల్లీ ప్రసిద్ధవ్యక్తులగు శ్రీయుత ఆర్. కే. టి. శాస్త్రిగారు అధ్యక్షులుగా ఎన్నుకొన బడిరి. మహాసభ యొక్క ప్రారంభోత్సవము సాధు టి. ఎల్. వాస్వానిగారు గావించెదరు.

అఖిలభారత నాల్గవ ప్రకృతి మహాసభ

డిసెంబరు ౨౮వ తేదీన కాంగ్రెసు మంటపమున ఉదయము ౧౧ గంటలకు అఖిల భారత నాల్గవ ప్రకృతి మహాసభ జరుగును. ... సిద్ధ దుడుము ... వహించును

పండిత ఇంద్రగారికి 3½ సం॥ కఠినశిక్ష

ఇటీవల ఫిర్యాదు చేయబడిన పండిత ఇంద్రగారికి ౧౨౦౧ రూపాయల జరిమానా 3½ సంవత్సరముల కఠినశిక్ష విధింపబడెను. ... పత్రికా ... సంపాదకులైన పండిత ... గాంధీ ... వత్సరముల ... రూపాయల జరిమానా విధింపబడెను. ... అప్పీలు చేయుదు రేమో.

అఖిలభారత ఖిలాఫతు మహాసభ

ఈసభ అఖిలభారత దేశీయ మహాసభతో పాటు మహమ్మదు షఫీదావూదిగారి యాధిపత్యమున జరుగనున్నది

విధవా వివాహ సహాయకసభ

బొంబాయినుండి ఆంగ్లభాషయందు ప్రకటింపబడుచున్న "ఇండియన్ డైలీ మెయిలు" పత్రికా సంపాదకులగు కే. నటరాజన్‌గారి యధ్యక్షతన విధవా వివాహ మహాసభ డిసెంబరు ౨౮వ తేదినాడు మద్రాసునందు జరుగునని ఆహ్వాన సంఘాధ్యక్షులగు శ్రీ ముత్తులక్ష్మి రెడ్డిగారు చెప్పుచున్నారు

అ. భా. ఖాదీ ప్రదర్శనము

మహాత్మ గాంధిగారు మద్రాసు ఎర్ టాంకు వద్ద ౨౩వ తేదీన అఖిలభారత ఖాదీ ప్రదర్శనమును తెరచెదరు

కాకోరి కుట్ర కేసు

కాకోరి కుట్రకేసునందు మరణశిక్ష విధింపబడినవారు రాజప్రతినిధికొక విజ్ఞాపనము పెట్టుకొనిరి, రాజప్రతినిధి అవిజ్ఞాపనను నిరాకరించెను. అందుపై వీరు ప్రీవికౌన్సిలులో అప్పీలు దాఖలుచేయ అచ్చట కూడ నిరాకరింప బడెను.

రాజప్రతినిధి అస్వస్థులైరి

రాజప్రతినిధి ఇర్విను ప్రభువుగారు మలేరియా జ్వరముచే అస్వస్థులగుట వలన వారి కార్యక్రమము లన్నియు ప్రస్తుతము రద్దుపరుప బడినవి

చీనాపరిస్థితులు

అమెరికా యుద్ధనౌక యుద్ధఖిరంగులతో హ్వామిజా ద్వీపము దగ్గర జరిగిన విదేశీయుల సంరక్షణార్థము వచ్చెను. దేశీయులున్న నగరమునుండి విదేశీయులను ఖాళీచేయించు చున్నారు ౧౫ అమెరికనులు ఇద్దరు ఆంగ్లేయులు హ్వామిజాను గొంపోబడిరి

క్యాంటను కమ్యూనిస్టుల పరమగుట

క్యాంటనను చీనాలో ఇతర భాగములతో సంబంధము లేకుండ ఏకాకిగ జేసివేసిరి కమ్యూనిస్టులు వశపరచుకొనిరి. రష్యా ప్రభుత్వమును ఏర్పరచుకొనిరి, తామే అధికారులమని ప్రకటించిరి. వీరు విదేశీయులతో మాత్రము జోక్యము కలుగజేసి కొనలేదు. వారికెట్టి ప్రమాదమును దెచ్చిపెట్టుటలేదు

నాల్గవ అఖిలభారత గ్రంథాలయసభ

రాబోవు కాంగ్రెసు వారమునందు మద్రాసు నగరమున నాల్గవ అఖిలభారత గ్రంథాలయసభ జరుగుటకుగాను నిన్నటిదినము సాయంకాలము 6 గంటలకు కాంగ్రెసు నగరమందు ఆహ్వానసంఘము ఏర్పాటు గావింపబడినది. మద్రాసు రిజిస్ట్రారు ఆఫ్ బుక్స్ అగు టి. కే. ... గోపాలస్వామిగారు మద్రాసు యూనివర్సిటీ లైబ్రేరియనుగారగు యస్. ఆర్. రంగనాథంగారు ... ప్రముఖులు, ఆహ్వాన సంఘమునందు చేరిరి

తిరిగి రెపు సాయంకాలము 6 గంటలకు కాంగ్రెసు నగరమందు, ఆహ్వాన సంఘాధ్యక్షుని ఎన్నుకొనుటకై ఆహ్వానసంఘ సమావేశము జరుగును.

అమెరికాలో నీగ్రోలపై ద్వేషము

అమెరికను రాష్ట్రములలో నీగ్రోలపై ద్వేషము ఘోరముగా నున్నదని తెలియుచున్నది కాలిఫోర్నియాలో శ్వేతజాతి నీగ్రో కొట్టిరంచుటకు తమంతటతామే వానిని జంపుటకు ప్రయత్నించిరి. గాని మునుముందే అధికారులకు తెలియుటచే జాగ్రతపడి న్యాయస్థానమున బుధవారమునాడే సైన్యముతో మరల ఫిరంగులతో కాపలపెట్టి విచారించుటకు నిశ్చయించుకొనిరి.

బొంబాయి బ్రాహ్మణేతర మహాసభ

జనవరి చివరివారమున బొంబాయి రాజధాని బ్రాహ్మణేతరుల మహాసభ నాసికయందు జరుగునని తత్సభా కార్యదర్శులు తెలుపుచున్నారు.

పారిసునుండి బెర్లినుకు స్వారిచేయుట

రాచెలు డోరాంజి యను ఫ్రెంచి స్త్రీ పారిసు నుండి తన గుఱ్ఱముపై బయలు దేరి బెర్లను పోయి తిరిగి పారిసు చేరెను. మొత్తము 1250 మైళ్లు దినమునకు 25 మైళ్ళచొప్పున స్వారిచేసెను. ప్రయాణము 6 వారములు పట్టెను. గుఱ్ఱమునకు దెబ్బదగులుటచే త్రోవలో 10 రోజులుండెను. బెర్లినులో వారమురోజు లుండెను.

కైజరు సోదరి వివాహము

విక్టోరియా రాకుమార్తె 61 ఏండ్ల వృద్ధురాలు, అలగ్జాండరు జూబ్కోఫ్ అను రష్యా దేశమువాడగు 28 ఏండ్లవానిని వివాహమాడెను,

పాతిపెట్టిన జర్మను ఫకీరును బయటికి దీయుట

బెర్లిను పదర తేదు

ఇటీవల రాజు శవపేటికలో పెట్టి, భూస్థాపితము చేసిన ఫకీరు హార్యబర్జు అను వానిని పైకితీసి మూడవగా ౧౨౦ గంటలు స్పృహలేక పడియుండుటచే ౨౦ పౌనుల బరువు తగ్గెనట. స్పృహవచ్చిన పిదప కొంచెము తలనొప్పి వచ్చెనట. ఇది ఇట్లు జరుగుచు స్వాధీనము చేసికొనుటచే వచ్చెనని. ఇంకెక్కువ మరొకస్థితి చేయగలననని వాయుగ నున్నాడు. యోగాభ్యాసముచే ఇట్లు మనగలిగితి ననెను.

కర్నల్ వెడ్జివుడుగారు

కమిషను బహిష్కారము వృథపరచుట

కర్నలు వెడ్జివుడుగారిని వర్ధమాను భవనము వంటు పత్రికా ప్రతినిధి సందర్శించి లజపతి రాయిగారికి వ్రాసిన లేఖగూర్చి ప్రశ్నింపగా రాయలు కమిషను బహిష్కరించుటయే భారతీయుల ముఖ్య కర్తవ్యమని వ్రాసిన కొన్నిటిలో ఏమియు ఉపసంహరించుకొనవలసినది లేదని తన యభిప్రాయమనియు కమిషనువారికి సౌకర్యము లేకపోవుట తనపని కాదనియు తెలిపిరి

గోలకొండ పత్రిక
ప్రథమ సంవత్సర మార్గశిర బ॥ ౯
శని వారము

స్త్రీల అభివృద్ధియే పురుషుల అభివృద్ధి

మండీ రాణీగారు బుధవారమునాడు ఢిల్లీలో జరిగిన మహిళా సభలో గొన్ని యుక్తమాలోచనముల గావించిరి. స్త్రీ సమస్యను గుఱించి వారిట్లు పలికిరి.

„ఏదేశము తన స్త్రీలకు విద్యను నిరాకరించునో ఆదేశము తన వ్యాఖ్యిన్నతిని నిరోధించుకొనిన దగును. ప్రాథమిక విద్య నిర్బంధ విధానముపై బాల బాలికలకు సమానముగా నేర్పాటు చేయుటయే యుత్తమ పద్ధతి"

హిందూస్థానమందు బ్రిటిషు ప్రభుత్వము నిర్బంధ విధాన ప్రాథమిక విద్యావిషయమును నింకను శ్రద్ధ వహించకుండుట సరిగాదు.

విద్యా పద్ధతిలో రాణీగారి యభిప్రాయ మిట్లున్నది. "హిందూ, ముస్లిమ్, పార్సీ, క్రైస్తవ బాలికలొకచోటనె విద్య నభ్యసించిన ప్రకృతము కలిగిన మతకల్లోలములు మాయమై పోవును" ఈ అభిప్రాయముతో మేమేకీభవింపజాలము. నేటి విద్యాపద్ధతులలో మార్పులు గలుగుచున్నవి. భాషనుబట్టియే విద్య యుండును. ఈ నాలుగు మతస్థుల కొకే భాషలో విద్యాభ్యాసము చేయించవలెననిన వీరి యభిప్రాయము సమంజసము. అభాష ఇంగ్లీషు అయిన నగిపోవును. కాని మాతృభాషలో నేర్పించినంత సౌకర్యముగ పరభాషలో నేర్పించుట సంభవముకాదు. మఱియు హిందూస్థానమందు సాధారణముగా ౧౨ సంవత్సరములలోపలనే బాలికల చదువు సంపూర్తియగుచున్నది. ఇంతకాలది కాలములో వారనే యెంతలాభము పొందగలరు. ఇంతియ కాక యేయేమతస్థుల కాయామతముల గ్రంథ-శోధనాలయావసరము ముఖ్యముగా స్త్రీలలోపలనే మూఢాచారములు, మూఢ విశ్వాసములు ప్రబలి యున్నవి ఇట్టి వన్నియు నశింపజేయ వలయుననిన స్వకీయ పద్ధతులపై మతబోధ చేయవలయును ఇట్టి విద్యయే వారికి లాభకారియగును

రాణీగారు స్త్రీలను పరదాలలో నుంచుట విజ్ఞానమునకు నష్టమనియు స్త్రీల యారోగ్యమును చెడగొట్టు ననియు సెలవిచ్చిరి. ఈ పరదా పద్ధతి అనేక శతాబ్దముల నుండి వచ్చినదనియు, ఒక్క నాటితో నంతరించదనియు గమనించిరి. ప్రపంచములోనిప్పుడు మహమ్మదీయ సామ్రాజ్యములలోను హిందూస్థానములోను నీగోషా కనబడుచున్నది. మహమ్మదీయ దేశములలో గూడ నశించుచున్నది. తుర్కీలో పరదా గాలికెగిరి పోయెను. హిందూస్థానములో హిందువులందు అరుదు. ఇట్టి పద్ధతిని బాపుటకు పురుషులే ముఖ్యబాధ్యులై యున్నారు. పురుషులయొక్క గృహశాసనముల చేతనే స్త్రీలు బయటకు కనబడరు. ఇది యేతత్త్వముపై యాధారపడి యున్నదో పరిశోధన యోగ్యమైనది.

స్త్రీల యభివృద్ధి కవసరములగు నితర విషయముల రాణీగారిట్లు చెప్పిరి.

„బాల్య వివాహములు, బాల విధవలు నీరెండు కష్టములను బాపుమని కోరుచున్నాము. మాగృహములు విద్యచేతను, విజ్ఞానము చేతను వెలుగుచుండవలెనని కోరుచున్నాము"

వీరు సూచించిన శ్లేష్మగృహముండునో యాగృహము నిశ్చయముగా లక్ష్మీ నివాసస్థలమగుటకు సందేహము లేదు. ఏ గృహమందు బాల వితంతువుల రోదనధ్వని వినబడుచుండునో, ఏ గృహమందు మూర్ఖ స్త్రీల యొక్కయు, విద్యాగంధములేని స్త్రీలయొక్కయు సంఖ్య బహుళమో, ఏ గృహమందు నిరంతర దుఃఖము, సంకటము నెలకొని యుండునో, యట్టిగృహ మెన్నటికిని వృద్ధికి రానేరదు.

అపటము! మఱిమాపటము!!

మేయొకసమాకారత్నము యొక్క దేశమగు సమెరికాలోని జనులు నేడుగూడ నెట్టి దౌర్జన్యములు చేయుచున్నారో యెున్న ఒక నీగ్రో తమ జాతివాని నొకని హింసించిదనందులకు జనలు వానిని తిత్తొలిచి చిత్రవధనొనరించిన వార్తయే ప్రకటింపబడినది. ఇదియే సర్వమానవ సౌభ్రాతృత్వ నిదర్శనము కాబోలు. ఇట్టి దేశమందలి రాక్షసత్వమును బాపుటకు ప్రయత్నించుటకు మారుగా వేనవేలు ఖర్చుపెట్టించి మన దేశమును గుఱించి బూతులు, అబద్ధములు, హానికరములు, అధిక ప్రసంగములు వ్రాయ మెయొదలిదె నీకుమానా పరోపకారిణి!

స్థానిక వృత్తాంతములు

మౌల్వీ సర్దారుఖాన్ మునసరిం మున్సిఫుగారి కొక నెల సెలవంగీకరించి వారి స్థానములో బాదర్బాను హైకోర్టులో అద్యవాదుగా నుండు శేషాచార్లుగారు మున్సరిం మున్సిఫ్‌గా నేర్పాటయి యున్నారు.

మౌల్వీ సర్దారలీఖాను మున్సిఫుగారి ౨ దినముల సెలవు కాలములో సిటీకోర్టులో పంతులుగారగు మహమ్మదు మహబూబలీ ఖానుగారు మున్సిఫు పనిచేయుదురు.

మౌల్వీ సయ్యద్‌షా ముస్తఫా ఖాదిర్‌గారి (దీనియాత్ ప్రొఫెసరుగారు) ఉద్యోగకాల మొక సంవత్సరముచే పొడిగింప బడినది.

నజీఫాశాఖ షైవాన్నుండి మహాసభలోనికి మురిసు సెలవుండి మారునని తెలియుచున్నది

మిస్టరు నజీముల్ రహమాన్ ప్రొఫెసరు శాస్త్రీయులకు జామా ఉస్మానియా యుద్గాండనుండి వచ్చినతర్వాత (౫౦౦) నుండి (౧౦౦౦) వరకు గ్రేడు ఇవ్వగలరనులకు ఆజ్ఞ అయినది.

మౌల్వీ అహ్మద్ మహీ ముద్దీన్‌గారిని జాగీరుదారు కళాశాల పండితునిగా నియమించనైనది. గ్రేడ్ (౫౦౦) నుండి (౧౦౦౦)

పైగా రిపోర్టులు ౫ బహాదుర్ దిల ఫసల్‌జాంగు పెుత్తము [౨-౫] దినారీలు అయినారు. [౨-౦] గలించినారు.

శ్రీ నైజాం ప్రభుపు గత సాల్గిరా కాలములో యివ్వబడిన బిరుదములు అమలులో తేగలందులకు రాజ మాచిపూరి కల హైకోర్టు యునదహరింప గలరు.

అఫ్‌గను అమీరు పర్యటనము

బొంబాయి ప్రజలస్వాగతము

బుధవారమునాడు ఉదయము నుండి రేవునుండి ప్రభుత్వ మందిరమువరకు వీథులన్నియు సింగారములతో నిండియున్నవి. కరాచీనుండి మణీలాస్టీమరు ౧౧ గంటలకు బొంబాయిరేవు చేరెను. అమీరు గారి గౌరవార్థము ౩౧ ఫిరంగులు పేల్చబడెను. ౧ గంటలకు బొంబాయి గవర్నరు, కౌటూలు నందలి బ్రిటిషు రాయబారి ఇండియా ప్రభుత్వపు విదేశాంగ కార్యదర్శి రాజప్రతినిధి మిలిటరీ కార్యదర్శి ఆఫ్ఘనిస్థాను కాన్సలు మణీలాస్టీమరుకు వెళ్లి అమీరు గారికి స్వాగత మొసంగిరి. పిమ్మట సందర్శకులకని ప్రత్యేకముగ నిర్మింపబడిన నగరద్వారము చేరిరి. ఇచ్చట రాజప్రతినిధి స్వయముగ అమీరు గారికి స్వాగత మొసంగి యుండవలసినది కాని వారు అస్వస్థులై యుండుటచే వారి పక్షమున బొంబాయి గవర్నరుగారు స్వాగత మొసంగిరి.

౧౯౧౦ సం. గొప్ప ఊరేగింపు ప్రారంభమయినది. మొదటి మోటారునందు అమీరు గవర్నరు యుండిరి. రెండవ మోటారునందు రాణి ఇర్విన్ ప్రభ్వి బొంబాయి గవర్నరుసతి యుండిరి. అపోలో బందరు నుండి ప్రభుత్వభవనమువరకు వీథుల యిరుప్రక్కల నిలచియున్న వివిధ సంఘములవారు స్వాగత మొసగుచుండ అమీరుగారు ప్రభుత్వ భవనము చేరిరి. అచట యున్నయుద్యోగులు అమీరు గారికి పరిచయ మొనర్పబడిరి.

విందు

రాత్రి అమీరుగారి గౌరవార్థమై గొప్ప విందు జరిగెను. రాజప్రతినిధి విందునకు రాలేదు. వారి పక్షమున బొంబాయి గవర్నరుగారు అమీరుగారికి స్వస్తి నుపపాదించుచు నిట్లు చెప్పిరి ,,రాజప్రతినిధి స్వయముగ మీకు స్వాగత మొసగజాలనందుకు విచారము దెల్పుచు నా ద్వారా యీ క్రింది స్వాగతమును మీకు సమర్పించుచున్నారు. ప్రపంచ పర్యటనము జరుప సంకల్పించుకొని ప్రథమమున మీరు భారతదేశమునకు వచ్చుటయు మీకు మేము స్వాగత మొసగగల్గుటయు సంతోషకరమగు విషయము. అత్యల్ప కాలములో మీరు మీ రాష్ట్రమును అభివృద్ధికి తెచ్చియుండుట ప్రశంసనీయమగు విషయము. ప్రఖ్యాతిగాంచిన యితర దేశముల అధిపతులను రాజ్యతంత్రజ్ఞులను మీరు సందర్శించు భాగ్యము మీకు కలుగగలదు. కాని యీ పర్యాటనము కొంత అలసటతో కూడియుండును. అదర్శప్రాయ మగు మీ దేశభక్తికి దగనేవారలకీ యీ శ్రమ లెక్కలోనిది కాదు. తమ పర్యటన ప్రారంభమున భారతీయులు మీ శ్రమను నివారించి మీకు సంతోషము కలుగజేసి కృతార్థులైరి భారతీయులెల్లరు వారిగు రాజ్యాభివృద్ధి పరిపూర్ణ ఆరోగ్య సుఖములను గోరుచున్నారు మీ పర్యటనము విజయవంతముగ కొనసాగునని యును, మీరు త్వరలో తిరిగి వచ్చి ప్రజలకు శ్రేయస్కరమగు నిర్మలమగు దీర్ఘకాలము పరిపాలన జరిపెదరనియు నమ్ముచున్నాము

అమీరుగారి ప్రత్యుత్తరము

అమీరు గారు పార్సీ భాషయందు యీ విధముగ ప్రత్యుత్తర మొసంగిరి:—,,నా మొదటను ఆఫ్గను ప్రజల పట్లను స్నేహభావము ప్రకటించిన భారతీయులకు నా యొక్క కృతజ్ఞతను. భారతీయులు ప్రకటించిన ప్రేమను నేను మరువజాలను. ఆఫ్గనిస్థానమునకు బ్రిటనుకుగల స్నేహము స్థిరముగ నిలచియుండును'' అని నమ్ముచున్నాను.

కార్పొరేషనువారి స్వాగతము

బొంబాయి కార్పొరేషను వారు ప్రభుత్వ భవనము నందే అమీరు గారికి స్వాగత మొసగవలెనని ఇండియా ప్రభుత్వమువారు పట్టుబట్టిరి. కాని కార్పొరేషను వారుగూడ పట్టుబట్టుటచే ఇండియా ప్రభుత్వమువారు లొంగిపోయి కార్పొరేషను భవనమునందు సన్మాన మొసగ నంగీకరించిరి. ౧౬—వ తేదీన స్వాగత మొసంగబడును.

ప్రస్తుతసంఘ పరిస్థితులు

మల్లేల లక్ష్మీనరసింహ రాయశర్మ

మనలో ననేకదురాచారములు ప్రబలియున్నవి. అవియే మన నధోగతి పాలుజేయుచున్నవి. ప్రతివ్యక్తియు, తనతన శారీరక మానసిక బలముల ననుసరించి పరిశ్రమ జేసినయెడల సంఘమా బాగుండెడిది. ఆ మార్గమును బోవుటా లేదుమ, కాన్పించుట లేదు. అందుకు కారణ మేమియో మన మూహింపవచ్చును. నిరామయమైన ప్రదేశమందు నిష్కల్మషమైన మనస్సుతో మన మాలోచించిన, యెడల సమస్తరక్షణమునకే మనము మనప్రశ్నకు సమాధానమును బడయగగలము. ఒకనికి బాల్యమునుండియే భక్తియున్నదను కొందము. వయస్సు పైబడిన కొలదిని ప్రపంచ వ్యాపారములు ఆతనిని జుట్టుకొనును. తల్లిదండ్రులు తద్వ్యాపార విఘ్నలను, నేర్చుకొనుటకై ప్రోత్సహించి వాని నందు బద్ధుని జేయుదురు. ఇక విరాముపునకవి బానికొన్నా, ఆ బందికొన్నా తగిలింపబడిన వానికి విముక్తి మార్గము దుర్గమముగును. జీవితమంతయు స్వార్థపరాయణుడై జీవయాత్ర జరుపుకొనుచుండుట సంభవమగును. ఇక స్వేచ్ఛయుననది, వాని కెన్నటికిని లభింపదు తలిదండ్రులు, స్నేహితులు, యున్నగువారు మనకు హితవిద్యను నేర్పువారలు గదా, వారిల ఆచారములే మనకు పట్టుబడును. వ్యవహారము, యున్నగునవి తలిదండ్రులనుంచియే మనము గ్రహింతుము. చుట్ట బీడి, సిగరెట్టు మొదలగునవన్నియు మనకు మన స్నేహితులనుంచి పట్టుబడును వ్యభిచారాది దుర్గుణములుగూడా ఇట్టే పట్టుబడును. కావున మన అవనతి ప్రవర్తనకు కారకులెవరు తల్లి దండ్రులు, గురువులు, కావున బాలుర శ్రేయమును విచారించు తల్లిదండ్రులు, బాల్యమునుండియు తమ బాలురకెట్లు మంచి మార్గములను నేర్పవలయునో కనిపెట్టవలయును, అట్లు కనిపెట్టనియెడల నిశ్చయముగా వారధోగతి పాలగుదురు. ఒక్కతండ్రి మాత్రమే పాటుబడినను ప్రయోజనము లేదు. తల్లి, తండ్రికంటె నెక్కుడుగా పాటు బడిననే సంతానము బాగుపడును. మన దేశము బాగుపడుటకు మన యువకులు, ఉపదేశకులగు స్వాములు, విద్యాదానము జేయ నేర్పరచిన ఉపాధ్యాయులు ముఖ్యులు.

(సశేషము)

ఫిలిప్పైను ద్వీపవాసులు

సంపూర్ణ స్వాతంత్ర్యమును గోరుట

ఫిలిప్పైను శాసన సభాధ్యక్షుని యాజమాన్యమున ఫిలిప్పైన్సుకు సంపూర్ణ స్వాతంత్ర్యము గావలెనని ప్రకటించిరి. యునైటెడ్ స్టేట్సు ముందొకప్పుడు స్వాతంత్ర్యము నిచ్చెదమని అమెరికా పరిషత్తులో అభయ మొసంగెనని యునైటెడ్ స్టేట్సుకు జ్ఞాపకము జేయుచున్నారు. స్వపరిపాలనమునకు తమ జన్మహక్కును విడువకొనజాలమనిరి. జపాను ప్రక్కలో శత్రువుగ నుండుటచే ఇప్పుడు ఫిలిప్పైనుల కోరికను దీర్చుటకు వీలులేదని అమెరికను లనుచున్నారు. అమెరికనుల వాదము వాస్తవము గాదని ఫిలిప్పైను ప్రజలనుచున్నారు. జపాను శాంతినితివ్ర మితిర విషయమును లను కోరుటయే లేదనిరి. అమెరికాకెంత మాత్రము ప్రమాదము గాదనిరి. జపాను భయమును మిష గా గొని ఫిలిప్పైనులకు స్వాతంత్ర్యము నియ వీలులేదనుట చెల్లదనుచున్నారు.

ఆదిహిందూ సంఘ సంస్కారసభ

[illegible]

—

[illegible] శ్రీయుత ఆర్. ఎస్. నాయుడు [illegible] గారి [illegible] జరుగుచున్నది. [illegible] హిందూ [illegible] పాఠశాల స్థాపించుటకు [illegible] శ్రీమాన్ [illegible] చేయుచుండెను. [illegible] రాష్ట్ర [illegible] హిందూ [illegible] శ్రీ భాగ్యరెడ్డి [illegible] ప్రశంసనీయము [illegible] తెలిపెను.

ఆదిహిందువులు నిజాము రాష్ట్రము

[illegible] ఆదిహిందూ [illegible] మహా [illegible] ప్రతి [illegible] ఆదిహిందూ [illegible] M. L. C. గారు [illegible] (౧౦,౦౦౦) [illegible] ప్రతి [illegible] ఆది [illegible] ఉద్యోగములు [illegible].

ప్రస్తుతము [illegible] శ్రీ [illegible] (౧౫) [illegible] శ్రీ [illegible].

[illegible] విద్య [illegible] ప్రస్తుతము [illegible] ప్రయత్నించవలెను [illegible] గోరుచున్నది.

నిజాము రాష్ట్రములో నటుమ [illegible] నాయకులు

శ్రీ [illegible] (పూనా)

" [illegible] భాగ్యరెడ్డి [illegible] (హైదరాబాదు)

" [illegible] M. L. C. ([illegible])

" [illegible] ([illegible])

" [illegible] ([illegible])

ఆదిహిందూ [illegible]

(నమోదు) హైదరాబాదు

[illegible] ప్రభుత్వ [illegible] హైదరాబాదు [illegible] శ్రీ [illegible] శ్రీ [illegible].

[illegible] ,,[illegible]'' భాగ్యరెడ్డి [illegible].

తీర్మానములు

[illegible] ప్రతిపాదించి [illegible] ప్రతి [illegible] శ్రీ [illegible] హైదరాబాదు [illegible].

(మహాశేషమూర్తి)

—

హైదరాబాదు బజారు ధరలు.

[illegible]

[illegible] హైదరాబాదు ([illegible])

—

[illegible]

[illegible]

[illegible]

(మార్గశిర ౹౫) [illegible]

[illegible]	[illegible]
[illegible]	[illegible]
[illegible]	[illegible]
[illegible]	[illegible]
[illegible]	[illegible]
[illegible]	[illegible]
[illegible]	[illegible]
[illegible]	[illegible]
[illegible]	[illegible]
[illegible]	[illegible]
[illegible]	[illegible]
[illegible]	[illegible]
[illegible]	[illegible]
శనగలు	[illegible]
ఉలవలు	[illegible]
[illegible]	[illegible]
[illegible]	[illegible]
[illegible]	[illegible]
[illegible]	[illegible]
[illegible]	[illegible]
[illegible]	[illegible]
[illegible]	[illegible]
[illegible]	[illegible]
[illegible]	[illegible]
[illegible]	[illegible]
[illegible]	[illegible]
[illegible]	[illegible]
పసుపు	[illegible]
బెల్లము కొత్తది	[illegible]
[illegible]	[illegible]
[illegible]	[illegible]
[illegible]	[illegible]
[illegible]	[illegible]
[illegible]	[illegible]
[illegible]	[illegible]
[illegible]	[illegible]
[illegible]	[illegible]
[illegible]	[illegible]
[illegible]	[illegible]
[illegible]	[illegible]
అల్లం [illegible]	[illegible]
వెండి [illegible]	[illegible]
బంగారం తులం ౧	[illegible]
సావరిను	[illegible]
[illegible]	[illegible]
[illegible]	[illegible]

హిందూమత విచారము

శ్రీ బహాదుర్‌పురా నివాసులగు శ్రీ మత్పరమహంస శ్రీ సచ్చిదానంద సరస్వతీ స్వాములవారు రెడ్డి హాస్టలులో హిందూమతమును గూర్చి యుపన్యసించిరి. ఆ యుపన్యాసములోని ముఖ్య విషయములను ప్రకటించు చున్నాము. శ్రీ స్వాములవారిట్లు వాక్రుచ్చిరి.

మజ్ఞ ధాతువుచే మతశబ్ద మేర్పడినది. మతమన గా అభిప్రాయమని యర్థము.

ఇట్టి మతమును మన పూర్వులు హిందూమతమనియు, సనాతనధర్మమనియు యిట్లు రెండు విధములుగ పిలిచెదరు.

హిందూమతమున ,,హీనం దూషయతీతి హిందు" అని యిట్లుగను ,,దూరాత్ దూరాత్ యాతీ త్యార్యః" అని యిట్లుగను, విగ్రహములు గన్పట్టు చున్నవి.

ఈ హిందూమతమునకు కర్త యెవడును లేడు. ఇవ్వది బ్రహ్మ వాదములుగ నుండువారి వలన యేర్పడినది అనియిట్లు ,,శ్రుతి॥ బ్రహ్మవాదినో వదంతి" అను శ్రుతి వాక్యము వలన తెలియబడు చున్నది.

ఈ హిందూ మతమందు. దేవుడొక్కడే యున్నాడని ఈ క్రింద వ్రాయబడు వాక్యముల వలన తెలియబడు చున్నది. అదెట్లన్నను, ,,ఏకమేవాద్వితీయం బ్రహ్మ ఏకో దేవః ఇతిప్రాణ స బ్రహ్మ ఇత్యాచక్షతే, ఏకం సద్విప్రా బహుధా వదంతి, ఆత్మావా ఇదమేక మేవాగ్ర ఆసీత్, నాన్యత్కించన, ఈశావాస్యమిదగ్ం సర్వం, సర్వం ఖల్విదం బ్రహ్మ నేహ నానాస్తి కించన, పురుష ఏవేదం సర్వం యద్భూతం యచ్చ భవ్యం ఏకః సపంచధా పంచాత్మా ఏవసర్వమిదం భవతి॥ ,,శ్లో॥ భూతాత్మా చేంద్రియాత్మాచ ప్రధానాత్మా తథాభవాన్। ఆత్మాచపరమాత్మాచ త్వమేకః పంచధాస్థితః" ఇత్యమరసింహ కేశవాది స్తుతి. శ్లో॥ తతః పవిత్రం పరమేశ్వరాఖ్యం అద్వైతరూపం విమలాంబరాభం। యథోదకే తోయమనుప్రవిష్టం తథాత్మరూపో నిరుపాధి సంస్థితః॥ అజామేకాం లోహిత శుక్ల కృష్ణవర్ణాం బహ్వీం ప్రజాం జనయంతీగ్ం సరూపాం॥ మాయాచా విద్యాచస్వయమేవ భవతి యదంతరం కుతేత స్యథయం భవతి॥ తదనన్యత్వమారంభణ శబ్దాదిభ్యః॥ శ్లో॥ కర్మణ్యకర్మయః పశ్యేదకర్మణిచ కర్మయః। సబుద్ధిమాన్ మనుష్యేషు సయుక్తః కృత్స్నకర్మకృత్॥ వాసుదేవ స్సర్వమితి సమహాత్మా సుదుర్లభః॥ శ్లో॥ తథాఽభూమన్ మహామాగుణస్య తే విబోద్ధుమర్హత్యమలాంతరాత్మభిః అవిక్రియాత్స్వానుభవాద రూపతో హ్యనన్య బోధ్యాత్మ తయా నచాన్యథా॥ శ్లో॥ అనన్యాశ్చింతయంతో మాం యేజనాః పర్యుపాసతే। తేషాం నిత్యాభియుక్తానాం యోగక్షేమం వహామ్యహం॥ ఏకియొగ నియమ్యైకదృగాత్మకస్యకారణసేవిని యుష్మాంధకనుగానియు [illegible] విద్యాంసులు ఘన యుద్ధారిమరొకు రంధ్ర రంబు నిత్యోచ్ఛయః ప్రభుమంచు నిశాన్నార్క నే యూధ స్య భక్తప్రులంగా భిన్న రూపములు గాదలంచు చుండెదరుమన వారన యుద్ధరశిర భేదములు గలిగినట్లు దోచు

ఈ హిందూమతమున భగవంతుడెట్టి వాడో తత్స్వ రూపమును ,,శ్రు॥ యతోవా ఇమాని భూతాని జాయంతే, యేన జాతాని జీవంతి యత్ప్రయంత్యభిసంవిశంతి, తద్బ్రహ్మ, తద్విజిజ్ఞాసస్వ॥ అన్నం బ్రహ్మ, ప్రాణం బ్రహ్మ, మనో బ్రహ్మ, విజ్ఞానం బ్రహ్మ, ఆనందో బ్రహ్మ" అను శ్రుతి వాక్యముల వల్లనున్నూ ,,సూ॥ జన్మాద్యస్యయతః" అను సూత్ర వాక్యము వల్లనున్ను తెలియ బడుచున్నది.

ఇట్టి హిందూ మతమున పూర్వోక్తమైన భగవత్స్వ రూపమువల్లనే ఈ ప్రపంచము సృష్టింప బడినదని, ,,సూ॥ న ప్రయోజన వత్త్వాత్" లోకవత్తులీలా కైవల్యం వైషమ్య నైర్ఘృణ్యేన సాపేక్షత్వాత్తథా హిదర్శయతి॥ నకర్మా విభాగాదితిచే న్నానాదిత్వాత్॥ ఉపపద్యతేచా ప్యుపలభ్యతేచ (యథాధాతా పూర్వమకల్పయత్) సర్వధర్మోపపత్తేశ్చ, అనుశ్రుతి సూత్రములచే తెలియబడుచున్నది.

ఇటువంటి భగవత్స్వ రూపము... ,,శ్రు॥ ఇంద్రం మిత్రం వరుణమగ్ని మాహురథో దివ్యస్స సుపర్ణో గరుత్మాన్। ఏకం సద్విప్రా బహుధావదంత్యగ్నిం యమం మాతరిశ్వాన మాహుః॥ తదేవాగ్ని స్తద్వాయుస్తత్సూర్యస్తదు చంద్రమాః। తదేవశుక్రమమృతం తద్బ్రహ్మ తదాపః స ప్రజాపతిః॥ స బ్రహ్మ సశివః సోక్షరః పరమస్స్వరాట్, స ఏవవిష్ణుః స ప్రాణస్స కాలోగ్ని స్సచంద్రమాః" అను ఈ ప్రమాణముల ననుసరించియు. ,,వాక్యము పురాణాదిభిర్యత్ర యత్ర త్రిమూర్త్యన్యతరైకతయా ఉత్కర్ష ప్రకర్ష ఉచ్యతే, తాత్పర్య మిత్ర కళత్రాదిషు ఆసక్త చిత్తానాం విషయులు భ్రాణాం మూఢానాం సోపానక్రమేణ వాత్మజ్ఞాన సిద్ధ్యర్థ మేవ ఉత్కర్షాపకర్ష ఉచ్యతే, శివశ్శంకర శ్శంభుర్విష్ణు ర్బ్రహ్మాదేవాది న్యవంత నాత్మవాచకానిమత్వా ముముక్షుభిర్యోగ్య మేరానకర్తవ్యః॥ అను ఈ వాక్యముల వల్లనుంచియు చెప్పదగినది.

ఇట్టి భగవంతు నుపాసన చేయుటకు ,,శ్లో॥ మాం హి పార్థ వ్యపాశ్రిత్య యేపిస్యుః పాపయోనయః। స్త్రియో వైశ్యాస్తథా శూద్రాః తేపియాంతి పరాంగతిం॥ శ్లో॥ కిరాత హూణాంధ్ర పుళింద పుల్కసా ఆభీర కంకా యవనాః ఖసాదయః, యేన్యేచ పాపా యదుపాశ్రయాశ్రయాః శుద్ధ్యంతి తస్మై ప్రభవిష్ణవే నమః అనుని ప్రమాణముల ననుసరించి సర్వజనుల కధికారము గలదని తెలియుచున్నది

రాయల్ కమిషన్

మాంబ్లరతెలుబు ఉత్తరోట్టీ ౧

వినెంటుగాదు బారబామిలోన సోమవారిదినా ప్రకారము పన్యసించెను:—

,,భారత పుత్రులారా! మీ పవిత్రమాతను ఇంగ్లాండుచే వగారవింప బడెను

,,దేశపుత్రులారా, సుహితులారా! భారతమాతయొక్క ధనమును, సంపదను వపహరించిన దొంగలు (ఇంగ్లీషులు) ఆమె గౌరవముపై కాలిడినారు.

,,పూర్వోన్నత్య భాగధేయులారా! విదేశీయులు మీ జాతీయ గౌరవమును నేలరాయ చూచుచున్నారు.

,,ప్రపంచ నాగరిక తావశిష్టులారా! మీ పూర్వ ఘనతను బలవత్ప్రవేశకులును, ఆర్థిక దోపిడులును (ఇంగ్లీషులు) నాశనము చేసినారు. మీ భవిష్యమునకు మసిపూయు చున్నారు.

,,భారతీయ ప్రజలారా! అనాథులు మీ స్వయం నిర్ణయ సూత్రముల ముంటగలుపు చున్నారు.

,,హిందూస్థానము గొప్పదిగా నుండెను. ఇంగ్లిస్థానము దానిని క్షీణింపజేసెను. ఇంగ్లిస్థానము హిందూస్థానము సంపదలతో నిండియుండెను. దానికి దరిద్రము దెచ్చిపెట్టెను. హిందూస్థానము గొప్ప వ్యాపార స్థలమును, పరిశ్రమ స్థానమును నై యుండెను. ఆంగ్లస్థానము దాని వ్యాపారము నణచివైచెను. పరిశ్రమల నాశనము చేసెను.

,,హిందూస్థానము తనయింటిలో తానే యజమానిగా నుండెను. ఆంగ్లస్థానము దానిని బానిసగా జేసెను.

,,గత యుద్ధములో ఆంగ్లస్థానమునకు కెవరు సహాయము చేసిరి. హిందవులే! దానికి ప్రతిఫలమేమి! ప్రపంచ చరిత్రలో నింతకన్న కృతఘ్నత మరి లేదు.

,,కమిషన్లలో నేర్పడిన పీకుగురి తలలు ఉత్తి తోట్లు. అట్టి తోట్లలోనే విత్తనము కూడ మొలకెత్తను.

,,ఈ కమిషన్ బహిష్కరించుటయే దానికి తగిన జవాబు.

ఓరుగల్లు

తెలుగు నాట్యలు సూక్తులు

ఈ పాఠశాల స్థాపన కాలమునుండి ప్రతి సంవత్సర మిచ్చటినుండి పద్యబయిని పోయిన విద్యార్థులు సమావేశము లొనరించు అందుచే పాఠశాలపై వారికిగల యభిమాన మును నెరూపించుటకు అవకాశ మేర్పడుచు ఇప్పటికి యన్ వార్షి కోత్సవము జరుపబడు చున్నది. ఇక్కడ గడచిన సంవత్సరము విద్యార్థి సోదరుల యభిమానమును బట్టి జయప్రదముగా నెరవేరినది. అట్లే ఈ సంవత్సరము కూడ ఈ ౧౬వ నవంబరు శనివారము నాడు జరుప నిశ్చయించితిమి. కావున ఈ పాఠశాల విద్యార్థి సోదరులందరు ఉత్సవమున పాల్గొని మమ్ము లజ్జ నొందింప జేతురని నమ్ముచున్నాము.

ఇట్లు,

కే. సుబ్బన్యా కార్యదర్శి

ప్రచారక నివేదిక

రాజంపేట

[illegible]

శ్రీ [illegible] గ్రంథాలయము

[illegible]

పై [illegible]

[illegible]

[illegible]

ప్రచారకుడు

చినమల్లారెడ్డి

[illegible]

శ్రీవిద్యా విశారద గ్రంథాలయము

[illegible]

[illegible]

ప్రచారకుడు

మక్త్యా రాజుపేట

[illegible]

[illegible]

ప్రచారకుడు

REG. No. N. 45. REG. No. M. 2185

గోలకొండ పత్రిక.
కార్యస్థానము హైదరాబాదు, దక్కను.
సంవత్సరము చందా రు. ౭-౦-౦
అర్ధసంవత్సరము ,, ,, ౩-౧౨-౦
విడి ప్రతి ౦-౧-౮

STAMP.

Printed and Published by S. Prathapa Reddy at the Golkonda Press, Troop Bazaar, Hyderabad Dn